అందరి సహకారంతోనే పచ్చదనం సాధ్యం

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి

ఆలగడప ఈద్గా వద్ద మొక్కలను నాటుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి

మిర్యాలగూడ, ఆగస్టు 11: అందరి సహకారంతోనే మిర్యాలగూడలో పచ్చదనం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని ఆలగడప గ్రామంలోగల ఈద్గా పరిసరాల్లో ముస్లిం మత గురువులతో కలిసి 2,500 మొక్కలను నాటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో భవిష్యత్ తరాల బాగు కోసం మొక్కలను నాటడం చాలా అవసరమన్నారు. మొక్కల పెంపకంపై ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న యువకులకు రిమాండ్

- 745 గ్రాముల గంజాయి స్వాధీనం.

వివరాలను వెల్లడిస్తున్న సీఐ కొండల్‌రెడ్డి

కట్టంగూర్, ఆగస్టు 11 : గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకులను కట్టంగూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి ఆదివారం కట్టంగూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎన్.శ్రీనుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాల వెల్లడించారు. ఈదులూరు గ్రామానికి చెందిన కురిమిళ్ల శివప్రసాద్, నామ శ్రీకాంత్, నార్కట్‌పల్లి గ్రామానికి చెందిన మంద మధు ముఠా ఏర్పడ్డారు. వీరు ఛత్తీస్‌ఘడ్‌లో గంజాయిని కొనుగోలు చేసి మండలంలోని పలు గ్రామాల్లో విక్రయించేందుకు కట్టంగూర్ శివారులోని ఈదులూరు రోడ్డ వేచి ఉన్నారు. ముందస్తు సమాచారంతో ఎస్ఐ శ్రీను తన సిబ్బందితో కలిసి వెళ్లగా పోలీసులు గమనించి పారిపోతున్న క్రమంలో వారిని వెంబడించి శివప్రసాద్, మధులను పట్టుకోగా శ్రీకాంత్ పారిపోయాడు. వీరి వద్ద నుంచి 18,625 విలువైన 745 గ్రాముల గంజాయి. 2 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఛత్తీస్‌ఘడ్‌లో గంజాయి కొనుగోలు చేసి నార్కట్‌పల్లి, కట్టంగూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో అవసరమైన వ్యక్తులకు, కార్మికులకు, యువకులకు, విద్యార్థులకు 50, 100 గ్రాముల ప్యాకెట్లుగా తయారు చేసి విక్రయిస్తున్నట్లు విచారంలో ఒప్పుకున్నట్లు సీఐ తెలిపారు. ఇందులో భాగంగా 20 మంది గంజాయి బాధితులను గుర్తించి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. పరారీలో ఉన్న నామ శ్రీకాంత్‌ను త్వరలో పట్టుకుంటామన్నారు. కేసును ఛేదించిన ఎస్ఐ. శ్రీను, సిబ్బందిని డీఎస్పీ శివరాంరెడ్డి అభినందించినట్లు సీఐ తెలిపారు. సమావేశంలో పోలీస్ సిబ్బంది మునాస సత్యనారాయణ, దుర్గాప్రాసద్, సతీశ్, శంకర్, శ్రీను ఉన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో తారక జ్యువెల్లర్స్‌షాప్ దగ్ధం

- సుమారు 4లక్షల ఆస్తి నష్టం

దగ్ధమైన తారక జ్యువెల్లర్స్ షాప్

నీలగిరి, ఆగస్టు 11 : నల్లగొండ పట్టణంలోని ప్రకాశంబజార్‌లో గల శ్రీతారక జ్యువెల్లర్స్ ఆదివారం తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ జరిగి దుకాణం దగ్ధమైంది. ఈ ప్రమాదంలో సుమారు రూ.4 లక్షల విలువైన వస్తువులు పూర్తిగా దగ్ధం అయ్యాయి. ప్రతి రోజు లాగే శనివారం రాత్రి దుకాణం మూసివేసిన తరువాత సీసీ కెమెరాల కోసం కరెంటు బోర్డులో ఆన్‌చేసి ఉంచారు. దీంతో షార్ట్ సర్క్యూట్ కావడంతో దట్టంగా పొగలు దుకాణంలోని బయటకు రావడంతో అటువైపుగా వెళ్తున్న కొందరు యజమానికి సమాచారం ఇచ్చారు. దాంతో వెంటనే ఆయన పోలీసులకు అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి వాటిని ఆపి వేశారు. ప్రమాదంలో వివిధ రకాల ఫర్నిచర్ దగ్ధమైంది. యజమాని కె. చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేద ముస్లిం విద్యార్థులకు విద్య సామగ్రి అందజేత

నోట్‌పుస్తకాలు, పెన్నులు అందిస్తున్న గుమ్ములమోహన్‌రెడ్డి, ముస్లిం పెద్దలు

రామగిరి, ఆగస్టు 11: నల్లగొండలోని బహదూర్ ఖాన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిరుపేద ముస్లిం విద్యార్థులకు నోట్, పాఠ్యపుస్తకాలు, పెన్నులను బహదూర్ ఖాన్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ ఝూహేద్ హుస్సేన్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 1,944 నుంచి విద్యార్థులకు సాయం చేస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కమిటి కార్యదర్శి డాక్టర్ ముంతాజ్ ఖురేషి, కోశాధికారి మహ్మద్ కలీం, జాయింట్ సెక్రటరీ షఫీ ననాస్‌ఖాన్, మాజీ అధ్యక్షుడు షాహిద్ అహ్మద్ న్యాయవాది ఎంఎం వాసిక్ పాల్గొన్నారు.

'13న విజయ దండోరాకు తరలిరావాలి '

మర్రిగూడ,ఆగస్టు 10 :ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఈనెల 13న ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న సందర్భంగా నగరంలో నిర్వహించే విజయ దండోరా కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్,అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలిరావాలని సంఘం రాష్ట్ర నాయకులు జిల్లా తిరుమలేశ్ మాదిగ కోరారు.మండలకేంద్రంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 30ఏండ్ల సుదీర్ఘ పోరాటం ద్వారా ఎస్సీ వర్గీకరణ సాధించిన అనంతరం తొలిసారిగా ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలికేందుకు శ్రేణులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇనీవోక్ చేయుట బ్యాంకుకు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రికోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: 22 ఆగస్టు 2024న మ. 12.30 గం. నుండి మ. 3.30 గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	నకిరేకల్ TG	xxxxxxxxxxx5722	కట్ల అపర్ణ	154207	16-జనవరి-24	30	28.6
2	మిర్యాలగూడ	xxxxxxxxxxx0213	తోట శ్రీనివాస్	275987.8	07-జూన్-24	91.59	70.96
3	నకిరేకల్ TG	xxxxxxxxxxx9984	మెరుగు మహేష్	132848	07-జూన్-24	30.1	28.6
4	నల్గొండ	xxxxxxxxxxx7708	కొమ్ము కరుణాకర్	75290.68	22-జూన్-24	19.7	18
5	నకిరేకల్ TG	xxxxxxxxxxx0746	వేముల గోపి	57069	26-జూన్-23	12.1	12.05

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అధారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో https://gold.samil.in (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. 12.30 గం. నుండి మ.3.30 గం. మధ్య (సమయం) నిర్వహించబడును.
సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ https://gold.samil.in (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.
అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

ఊడిన నర్సింహులగూడెం మేజర్ షట్టర్

- అరకొరగా ఎడమ కాల్వ నుంచి నీటి సరఫరా
- అధికారుల నిర్వహణలోపమే కారణం
- వరి సాగు కోసం రైతుల పాట్లు

షట్టర్ ఊడిపోయిన ఎడమ కాల్వ తూము

నిడమనూరు, ఆగస్టు 11 : నాగార్జున సాగర్ ఎడమ కాల్వ నీటి విడుదల సమయంలో తూములు, షట్టర్ల పనితీరును పర్యవేక్షించాల్సిన నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారింది. ఫలితంగా వరి సాగుకు ఉపక్రమించిన రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మండలంలోని ముప్పారం మంచినీటి పథకం సమీపంలోని ఎడమ కాల్వ తూము షట్టర్ వెల్డింగ్ ఊడిపోయి వారం క్రితం తూములో ఇరుక్కు పోయింది. దాంతో కాల్వకు నీటి విడుదల నాటి నుంచి నర్సింహులగూడెం మేజర్‌కు నీటి సరఫరా జరుగడం లేదు. కాల్వ సీఫేజీ నీరు(జాలు)నీరు దికైయ్యింది. ఫలితంగా నిడమనూరు నల్లచౌట చెరువులోకి నీరు చేరడం లేదు. కాగా వచ్చే జాలు నీటిని మేజర్ ముందున్న రైతులు తూకం మడులు, వ్యవసాయ భూములకు పారించుకోవడంతో మేజర్ దిగువన ఉన్న రైతుల్లో అయోమయం నెలకొంది.

సైఫన్(ఎయిర్) పైపులు ఏర్పాటు..

రైతాంగం గగ్గోలు నేపథ్యంలో శనివారం ఎడమ కాల్వ వర్క్ ఇన్‌స్పెక్టర్ నర్సింహాచారి సిబ్బందితో కలిసి ఎడమ ప్రధాన కాల్వ నుంచి నర్సింహుల గూడెం మేజర్‌లోకి రెండున్నర ఇంచుల సైఫన్(ఎయిర్) పైపులు ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. మేజర్‌లో నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తేనే అంతంత మాత్రంగా నీటి పారుగంత ఉంటుందని, రెండున్నర ఇంచుల ఎయిర్ పైపుల ఏర్పాటుతో మేజర్ పరిధిలోని సుమారు 200 ఎకరాల ఆయకట్టు భవితవ్యం ఏమిటంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే ఊడిపడిన తూము షట్టర్ తీయించేందుకు చర్యలు చేపట్టి వరి సాగు అవసరాలకు నీరందించేందుకు సత్వర కృషి చేయాలని రైతులు కోరుతున్నారు.

షట్టర్ వెలికితీత సాధ్యం కాదు

ఎడమ కాల్వలో సుమారు 18 అడుగుల మేర నీరు ప్రవహిస్తున్నందున షట్టర్ వెలికితీత సాధ్యం కాదు. ఎడమ కాల్వలో నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్నందున షట్టర్ ఏర్పాటు చర్యలు తీసుకోలేమం .కాల్వకు నీటి విడుదల నిలిపివేసిన అనంతరం నూతన షట్టర్ ఏర్పాటు చేస్తాం. నర్సింహుల గూడెం మేజర్ పరిధిలో మూడు క్యూసెక్కుల నీటిని విడుదల చేయాల్సి ఉండగా ప్రస్తుతం సైఫన్ పైపుల ఏర్పాటు ద్వారా 2 క్యూసెక్కుల నీటిని అందిస్తున్నాం

- గోపీనాథ్‌రెడ్డి, డీఈఈ

మేజర్‌లోకి ఎయిర్‌పైపులు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

నర్సింహులగూడెం మేజర్ కాల్వలో జాలు నీరు

కట్టంగూర్ పీహెచ్‌సీలో ఫర్నిచర్ కొరత

- ఇబ్బందులు పడుతున్న సిబ్బంది, రోగులు..

కట్టంగూర్‌లో నూతనంగా నిర్మించిన పీహెచ్‌సీ

కట్టంగూర్, ఆగస్టు 11 : కట్టంగూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్)లో సరిపడా ఫర్నిచర్ లేకపోవడంతో రోగులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. సర్కార్ దవాఖానలను అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దేపదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టంగూర్‌లో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 1.56కోట్లతో కొత్త భవనం నిర్మించింది. నూతన భవనాన్ని ప్రారంభించినప్పటికీ అందులో సిబ్బంది, రోగులకు సరిపడ టేబుల్స్, కుర్చీలు, బెంచీలు ఫర్నిచర్‌ను ఏర్పాటు చేయలేదు. దాంతో వైద్య సిబ్బందితో పాటు రోగులు నానా అవస్థలు పడుతున్నారు అధికారులు స్పందించి సరిపడా ఫర్నిచర్‌ను ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హాలియా, ఆగస్టు 11: హాలియా విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో అనుముల ఫీడర్ బ్రేకర్ మార్చిడి ఉన్నందునా నేడు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అనుముల వారిగూడెం, ఈశ్వర్‌నగర్ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ బాలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల్లో ఉన్న విద్యుత్ గృహ, వాణిజ్య వినియోగదారులు, రైతులు విద్యుత్ సిబ్బందికి సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

ఓపెన్ స్కూల్స్‌లో ప్రవేశానికి దరఖాస్తులు

హాలియా, ఆగస్టు 11 : ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడే ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో అడ్మిషన్ పొందేందుకు ఈ నెల 8 నుంచి వచ్చే నెల సెప్టెంబర్ 10 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు జడ్పీ ఉన్నత పాఠశాల హాలియా కో ఆర్డినేటర్, హెచ్ఎం గుండా కృష్ణమూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జనచైతన్య సంఘం అధ్యక్షుడిగా అశోక్‌గౌడ్

శాలిగౌరారం, ఆగస్టు 11 : మండలంలోని బాలిశెట్టిగూడెంలో జనచైతన్య యువజన సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుంభం అశోక్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా ఆదె ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా వాడపల్లి శేఖర్, కోశాధికారిగా చిల్లంశెట్టి సాయిగణేశ్, సాంస్కృతిక కార్యదర్శి బల్లెం లక్ష్మయ్య, గ్రంథాలయ కార్యదర్శిగా వెంకన్న, ఆటల కార్యదర్శిగా కుంభం వేణుతో పాటు మరి కొంత మందిని ఎన్నుకున్నారు

సీనియర్ మహిళల ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

మహిళ జట్టుతో అసోసియేషన్ సభ్యులు అనంతరెడ్డి ,బండారు ప్రసాద్

నల్గొండ రూరల్, ఆగస్టు 11: నల్గొండ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మేకల అభినవ్ స్టేడియంలో సీనియర్ మహిళా ఫుట్‌బాల్ జట్టు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు బండారు ప్రసాద్, చైర్మన్ గంట్ల అనంతరెడ్డి మాట్లాడుతూ ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు ఆగస్టు 16 నుంచి 19 వరకు నిజామాబాద్‌లో జరగబోయే స్టేట్ లెవల్ టోర్నమెంట్‌లో పాల్గొని జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. ఎంపికైన క్రీడాకారులకు ఓరుగంటి శ్రీనివాస్ తన తండ్రి జ్ఞాపకార్థ ఫౌండేషన్ ద్వారా జెర్సీలు అందించారు. కార్యక్రమంలో రావుల శ్రీనివాస్ రెడ్డి, రావిరాల వెంకట్ , మోత్కూరి యాదయ్య, బొడ్డుపల్లి సునీత, వెంకట్, కరుణాకర్, వంశీ పాల్గొన్నారు.

సహాయ వంట మనిషి కోసం దరఖాస్తులు

కొండమల్లేపల్లి, ఆగస్టు 11: మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో సహాయ వంట మనిషి ఉద్యోగం కోసం మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకువాలని ఎంఈఓ మాతృనాయక్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏడోతరగతి పాసై ఉండి స్టడీ సర్టిఫికెట్, మెమో ఉండాలని పేర్కొన్నారు. స్థానిక నివాస ధ్రువీకరణ పత్రం, వంట మనిషిగా హాస్టల్‌లో రెండేండ్ల అనుభవం కలిగిన మహిళ అభ్యర్థులు నెల 16వ వరకు స్థానిక యాఆర్‌సీ భవనంలో దరఖాస్తు చేసుకోవాలని సూచారు. మరిన్ని వివరాలకు 8074490842 శ్రీనివాస్‌ను సంప్రదించాలని తెలిపారు.

శివన్నగూడెం ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

మర్రిగూడ, ఆగస్టు 10 : శివన్నగూడెం ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని కోరారు.

మండలకేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగు నీళ్లు లేకపోవడంతో దశాబ్దాల కాలం నుంచి మునుగోడు నియోజకవర్గంలోని వేల ఎకరాల వ్యవసాయ భూములు నిరుపయోగంగా ఉన్నాయన్నారు.ప్రాజెక్టు పరిధిలోని ముంపు గ్రామాల్లో ఇంకా మిగిలి ఉన్న బాధితులకు నష్టపరిహారం చెల్లించి వారికి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి, బూడిద సురేశ్, పాండురంగారావు, నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నెల్లికంటి సత్యం

కేతేపల్లి : కొత్తపేటలో బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న మహిళలు

ఘనంగా బోనాల పండుగ

మిర్యాలగూడ, ఆగస్టు 11: శ్రావణ మాసం సందర్భంగా పట్టణంలోని ఈదులగూడం ముత్యాలమ్మ పరమేశ్వరి అమ్మవారి బోనాల మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

- శాలిగౌరారం : మండలంలోని మాధారం కలాన్ గ్రామంలో మహిళలు బోనాలతో గ్రామ శివారులో ఉన్న దేవతల వద్దకు వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లను అలంకరించి గ్రామంలో ఊరేగింపు చేశారు. అనంతరం దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు.
- కేతేపల్లి : మండలంలోని కొత్తపేట గ్రామంలో ఆదివారం బోనాల పండుగ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ మహిళలు బోనాలతో ఆల యం వద్దకు వెళ్లారు. అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ పల్లా టి సుధాకర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : మాదారంలో బోనాలతో వెళ్తున్న మహిళలు

నల్లగొండలో నాకాబందీ

- అర్ధరాత్రి వాహనాల తనిఖీ
- 54 కేసులు నమోదు

వాహనాన్ని తనిఖీ చేస్తున్న డీఎస్పీ శివరాంరెడ్డి

నీలగిరి, ఆగస్టు 11. నల్లగొండ పట్టణంలో శనివారం అర్ధరాత్రి పది బృందాలతో అనుమానిత ప్రాంతాల్లో నాకాబందీ నిర్వహించారు. ఈసందర్భంగా నంబర్లు లేని ఆరు కార్లు, రెండు ఆటోలు, 44 బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. అలాగే అర్ధరాత్రి బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న వారిని కూడా అదుపులోకి తీసుకుని 54 కేసులు నమోదు చేశారు. ఈసందర్భంగా డీఎస్పీ కొలను శివరాంరెడ్డి మాట్లాడుతూ ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాలతో నాకాబందీ నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం వన్‌టౌన్ పరిధిలోని వారికి వన్‌టౌన్‌లో, టూటౌన్ పరిధిలోని వారికి టూటౌన్‌లో సీఐలు ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, డానియల్ కుమార్ కౌన్సెలింగ్ ఇచ్చారు. మరోసారి నాకాబందీలో దొరికితే జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. కార్యక్రమాల్లో ఎస్ఐలు రావుల నాగరాజు, సురేశ్‌కుమార్, శంకర్, సందీప్‌రెడ్డి, మానస ఉన్నారు.

'వినియోగదారుల చట్టాలపై అవగాహన ఉండాలి '

మాట్లాడుతున్న జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ స్వాతి

నందికొండ, ఆగస్టు 11 : వినియోగదారుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ స్వాతి అన్నారు. నందికొండ హిల్‌కాలనీ విజయ విహార్‌లో వినియోగదారుల సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆదివారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వీరితో రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ ఎంఎస్‌కే జైస్వాల్, రాష్ట్ర రెరా చైర్మన్ డాక్టర్ సత్యనారాయణ, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్ స్టేట్ డైరెక్టర్ పీవీ శ్రీకాంత్ పాల్గొని మాట్లాడారు. వినియోగదారులు చైతన్య వంతంగా ఉండాలన్నారు. అనంతరం సమావేశానికి హాజరైన అతిథులను సన్మానించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నారాయణరెడ్డి, మట్టయ్య, మనోహర్, న్యాయవాది కోటి రెడ్డి, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, రవీంద్రయాదవ్ పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆత్మీయ సమ్మేళనం

టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సంఘం నాయకులు

తిరుమలగిరి(సాగర్), ఆగస్టు 11: మండలంలో సుదీర్ఘకాలంగా పనిచేసి ఇటీవల జరిగిన బదిలీలు, పదోన్నతుల్లో ఇతర మండలాలకు వెళ్లిన టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం మాట్లాడుతూ బదిలీలు, పదోన్నతులకు సంఘం చేసిన పోరాటాలు, కృషి ఎనలేనిదన్నారు.

అనంతరం బదిలీలు, పదోన్నతులు పొందిన టీఎస్‌యూటీఎఫ్ కార్యకర్తలను శాలువా, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో వి.రాజు, ఎరనాగుల సైదులు, శ్రీదేవి, శ్రీనివాస్‌రెడ్డి, సరోజినిదేవి, బీవీ.రావు, సైదయ్య, రమణ, మోతీలాల్, కృష్ణ, ప్రశాంత్, సైదయ్య, విజయలక్ష్మి, శైలజ పాల్గొన్నారు.

వీధి కుక్కల స్వైర విహారం

- కొండమల్లేపల్లిలో గుంపులుగా సంచారం
- ఆందోళన చెందుతున్న స్థానికులు

దేవరకొండ రోడ్డులో గల ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే రోడ్డులో కుక్కల గుంపు

కొండమల్లేపల్లి, ఆగస్టు 11: కొండ మల్లేపల్లిలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. నిత్యం ఏదో ఒక కాలనీలో ఇళ్ల ముందు ఆడుకునే చిన్నారులు, వృద్ధులు, మూగ జీవాలు కుక్క కాటుకు గురవుతున్నాయి. దాంతో కాలనీల్లో ప్రజలు బిక్కు బిక్కు మంటూ గడుపుతున్నారు. కొండమల్లేపల్లిలో 14 వార్డుల్లో దాదాపు 980 కుక్కలు ఉన్నట్లు గ్రామపంచాయతీ అధికారులు అంచనా ఏ వీధిలో చేసిన పది నుంచి ఇరువైకి పైగా సంచరిస్తున్నాయి. ప్రధానంగా బస్టాండ్, దేవరకొండ రోడ్డు, సాగర్ రోడ్డు, పాతపూరు, శాతావాహన కాలనీ, వీటీనగర్, జేబీ కాలనీ, ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత, ఎస్సీ గురుకులు పాఠశాలలో గుంపులు గుంపులుగా కుక్కలు తిరుగుతున్నాయి. దాంతో పిల్లలు బయటకు పంపాలన్న భయపడుతున్నారు. వారం రోజుల క్రితం నాగార్జునసాగర్ రోడ్డులో ఆటోకు కుక్క అడ్డం రావడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన విదితమే.

గ్రామ శివారులో కోళ్ల వ్యర్థాలు

గ్రామ శివారు ప్రాంతాల్లో కోళ్ల వ్యర్థాలు, చికెన్ దుకాణం నిర్వాహకులు మిగిలి పోయిన మాసం పదార్థాలను చెత్త చెదారం పాడేస్తున్నారు. కుక్కలు వాటిని ఆహారంగా తీసుకొని రక్తం రుచి మరుగుతుడడంతో రోడ్లపై కనిపించిన వారినల్లా కరుస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు కుక్కలను కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసి వాటిని నియంత్రించాల్సి ఉండగా ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

చర్యలు తీసుకోవాలి

అన్ని వార్డుల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. చిన్నారులు, మహిళలు వీధుల్లోకి రావాలంటే భయపడుతున్నారు. 3 నెలల కాలంలో పది మ